


www.tharanam.net

# తరణం

# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**మంగళవారం** జూలై 09,2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - గ్రీష్మ ఋతువుఆషాఢ మాసం - శుక్ల పక్షం
తిథి:చవితి పూర్తివారం:మంగళవారం(భౌమ్యవాసరే)
నక్షత్రం:ఆశ్రేష ఉ7.51 వరకు తదుపరి మఖ
యోగం:సిద్ధి తె3.04 వరకుకరణం:తైతుల సా5.58
వరకువర్జ్యం:రా8.50 - 10.34దుర్ముహూర్తము:ఉ8.10 - 9.02మరల రా10.58 - 11.42
అమృతకాలం:లేదురాహుకాలం:మ3.00 - 4.30
యమగండ/కేతుకాలం:ఉ9.00 - 10.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 263 వైఎస్ఆర్/కడప మంగళవారం,09 జూలై 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 263 YSR/KADAPA Tuesday, 09 July 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# వైఎస్సారే నాకు స్ఫూర్తి.. ఎంతో నేర్చుకున్నా..

అమరావతి జులై 08. (తరణం బ్యూరో): దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అసలైన ప్రజా నాయకుడు అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు.వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా రాహుల్ నివాళులర్పించారు. వైఎస్సార్‌తో తమకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత గుర్తుచేసుకున్నారు. ఎల్లప్పుడూ ప్రజల కోసమే బ్రతికిన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన మరణం అత్యంత విషాదమన్నారు. రాజశేఖర్ రెడ్డి బ్రతికి ఉంటే ఏపీ ముఖచిత్రం వేరేలా ఉండేదని చెప్పుకొచ్చారు. వైఎస్సార్ బ్రతికి ఉంటే ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌కు) ఈ పరిస్థితి ఉండేది కాదని.. కష్టాలు,కన్నీళ్లు ఉండేవి కావని రాహుల్ తెలిపారు.ఆ లక్షణాలు షర్మిలలో చూశా....తండ్రి వారసత్వాన్ని కూతురు షర్మిల సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్తారని.. ఆ నమ్మకం తనకు బలంగా ఉందని స్పష్టం చేశారు. షర్మిల న్యాయకత్వంలో పార్టీ బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్‌లో ఉన్న ధైర్యం, సిద్ధాంతాలు, న్యాయకత్వ లక్షణాలు షర్మిలలో చూశానన్నారు. తాను వ్యక్తిగతంగా వైఎస్సార్ నుంచి ఎంతో నేర్చుకున్నానని.. ఆయన పాదయాత్ర తన జోడో యాత్రకు స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు.



నాడు రాజశేఖర్‌రెడ్డి ఎండను, వర్షాన్ని లెక్క చేయకుండా పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. ఆయనే తనకు స్ఫూర్తి అన్నారు. నేడు 75వ జయంతి సందర్భంగా వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పిస్తున్నానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# వైఎస్ అంటేనే సంక్షేమం, అభివృద్ధి:

## రేవంత్ రెడ్డి



హైదరాబాద్ జులై 08 (తరణం బ్యూరో)రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా 35 మంది నేతలకు కార్పొరేషన్ చైర్మన్ల పదవులు అప్పగించామని సీఎం రేవంత్ రెడ్డి. కష్టపడ్డ ప్రతీ నేత, కార్యకర్తకు పదవులు దక్కాలన్న వైఎస్సార్ స్ఫూర్తితోనే ఈ నియామకాలు చేపట్టామన్నారు.గాంధీ భవన్ లో టీపీసీసీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్ అంటేనే సంక్షేమం, అభివృద్ధి అని కొనియాడారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని వైఎస్సార్ సంకల్పించారని గుర్తు చేశారు.ఆ స్ఫూర్తితో రాహుల్ ను ప్రధానిని చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు పని చేయాలని పిలుపునిచ్చారు. మూసీ ప్రక్షాళన చేయాలన్న ఆలోచన సైతం వైఎస్సార్ స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం చేపట్టిందన్నారు. సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం ఇదే రోజున తాను తెలంగాణ పీసీసీగా బాధ్యతలు చేపట్టానని.. ఈ మూడు సంవత్సరాల కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్ వారసులు అందరూ కాంగ్రెస్ లోకి రావాలని ఆహ్వానిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# ఎమ్మెల్యేల అనర్హతపై పిటిషన్లు.. కోర్టులో విచారణ వాయిదా

హైదరాబాద్ జులై 08. (తరణం బ్యూరో): బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ముగ్గురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఆ పిటిషన్‌పై హైకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా అనర్హత పిటిషన్లపై విచారణకు అర్హతలేదని డైరెక్టర్ జనరల్ వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు విచారణను ఈ నెల 11కి వాయిదా వేసింది.కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు ప్రకటించాలని కోరుతూ హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్‌లో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పేర్లను ప్రధానంగా ప్రస్తావించారు.




# పవన్ కళ్యాణ్ మరో సంచలనం.. ఈ దెబ్బకు ఏపీ షేక్ అవ్వడం ఖాయం



మంగళగిరి జులై 08. (తరణం బ్యూరో): తనకు ఇష్టమైన శాఖలను దక్కించుకున్నారు పవన్. పల్లె సీమలు, అడవులు అంటే పవన్ కళ్యాణ్ కు చాలా ఇష్టం. అది చాలా సందర్భాల్లో కూడా చెప్పుకొచ్చారు.అందుకే దానికి దగ్గరగా ఉన్న సేకరణ మాత్రమే తనకు ఇవ్వాలని కోరారు. అందుకు చంద్రబాబు కూడా అంగీకరించారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ శాఖ బాధ్యతలు అప్పగించారు. ఇలా బాధ్యతలు స్వీకరించారో లేదో పవన్ శాఖలపై దృష్టి సారించారు. పట్టు పెంచుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పుడు తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏపీని స్వచ్ఛతా రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రంగంలోకి దిగారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో స్వచ్ఛతను ప్రోత్సహించేందుకు నిర్ణయించారు.లి జనసేన సిద్ధాంతానికి ప్రాధాన్యం..జనసేన సిద్ధాంతాల్లో పర్యావరణం ఒకటే. ఇప్పుడు దాని పైనే దృష్టి పెట్టారు పవన్. రోజురోజుకు పెరుగుతున్న వ్యర్థాల కారణంగా.. పారిశుధ్యం దారుణంగా క్షీణిస్తోంది. అందుకే వ్యర్థాల నిర్వహణకు శాస్త్రీయ విధానంలో చేపట్టడానికి ఒక నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థలతో కలిసి స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వామ్యం చేసే విధంగా ఒక కార్యాచరణ రూపొందించాలని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్, పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు పవన్. ప్రయోగాత్మకంగా పిఠాపురం తో పాటు భీమవరం నియోజకవర్గంలో చేపట్టాలని ఆదేశించారు. స్థానిక సంస్థలతోపాటు ప్రజలను చైతన్యవంతులను చేసి తమ గ్రామాలను స్వచ్ఛంగా ఉంచుకునేందుకు ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని పవన్ సూచించారు. ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థాలను పునర్ వినియోగంలోకి తీసుకువచ్చే విధానాలను వారికి తెలియజేయాలన్నారు. సమూల మార్పులు..వైసిపి ప్రభుత్వం క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ క్లాప్ ను అమలు చేసిన సంగతి తెలిసిందే. ప్రతి గ్రామంలో చెత్త సేకరణకు గ్రీన్ అంబాసిడర్లను సైతం నియమించారు. కానీ డంపింగ్ యార్డ్ సమస్యలతో ఈ చెత్త నిర్వహణ సక్రమంగా జరగడం లేదు. పారిశుధ్య క్షీణతకు, అనారోగ్య సమస్యలకు ఇదే కారణమని పవన్ కు ఫిర్యాదులు వెల్లువెత్తుతాయి. ఈ తరుణంలో ప్రత్యేక కార్యాచరణ ద్వారా పారిశుధ్య నిర్వహణ జరగాలని పవన్ భావిస్తున్నారు. పర్యావరణం పై ఎక్కువ మక్కువ ఉన్న వారిని ఏకో వారియర్స్ గా ఎంపిక చేసుకొని భాగస్వాములు చేయాలని పవన్ సూచించారు. వ్యర్థాల నిర్వహణ, డంపింగ్ విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో ప్రజలను భాగస్వామ్యులను చేయాలని పవన్ సూచించారు. ముఖ్యంగా నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, కాలువల వద్ద చెత్త వేయకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆరు నెలల్లో స్వచ్ఛతా రాష్ట్రంగా తీర్చిదిద్దే విషయంలో అధికారులకు కీలక సూచనలు చేశారు.

# ఇడుపులపాయులో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

## తల్లితో కలిసి వేరు వేరుగా తండ్రికి నివాళులర్పించిన జగన్, షర్మిలా



కమలాపురం/వేంపల్లె జులై 8 (తరణం విలేఖరి)దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను వైసీపీ, కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, పిసిసి చీఫ్ షర్మిలా రెడ్డి, విజయమ్మ, వైఎస్ సుధీకర్ రెడ్డి, ఎంపి అవినాష్ రెడ్డి, భారతి రెడ్డిలు హజరైనారు. దీంతో వేరు వేరుగా ఘాట్ వద్దకు హాజరైన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, పిసిసి చీఫ్ షర్మిలా రెడ్డిలు తన తండ్రి వైఎస్ఆర్ కు నివాళులర్పించారు. పులివెందుల నుండి 7.55 నిమిషాలకు పులివెందుల నుండి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాగా అప్పటికే ఘాట్ వద్ద తల్లి విజయమ్మ కుమారుడు జగన్ కోసం వేచి ఉండడం జరిగింది. 10 నిమిషాలు పాటు ఘాట్ వద్ద ప్రార్థనలు చేసిన మాజీ సిఎం సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహనికి పూల మాలలతో నివాళులర్పించారు. అనంతరం అక్కడికి వచ్చిన వైసీపీ కార్యకర్తలు, నాయకులను పలకరించారు. అనంతరం ఇడుపులపాయలోని గెస్ట్ హౌస్ కు వెళ్లకుండా నేరుగా వైఎస్ఆర్ ఘాట్ వద్ద నుండి రోడ్డు మార్గంనా కడపకు బయలుదేరి వెళ్లారు. మాజీ సిఎం జగన్ ఘాట్ వద్ద నుండి వెళ్లిన తర్వాత 8.45 నిమిషాలకు పిసిసి చీఫ్ షర్మిలా రెడ్డి తన భర్త అనిల్ కుమార్, తల్లి విజయమ్మ, కుమార్తె అంజలి, కుమారుడు రాజారెడ్డి, కోడళ్ళు అట్లూరి ప్రియా, పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డితో కలిసి వైఎస్ఆర్ ఘాట్ వద్దకు విచ్చేశారు.



షర్మిలా రెడ్డి దాదాపు అరగంట పాటు ప్రత్యేక ప్రార్ధనలు చేసి పూలమాలలతో నివాళులర్పించారు. అలాగే సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహనికి నివాళులర్పించారు. అనంతరం పిసిసి చీఫ్ షర్మిలా రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్ ఒక డైనమిక్ లీడర్ అన్నారు. నాయకుడు అంటే ఎలా ఉండాలని ఆదర్శంగా నిరూపించిన నాయకుడు వైఎస్ఆర్ అన్నారు. గొప్ప పరిపాలన అందించాడు కాబట్టే ఆయన మరణానంతరం వైఎస్ఆర్ వెనకాల 700 మంది చనిపోయినట్లు తెలిపారు.వైఎస్ఆర్ గురించి చెప్పాల్సిన అవసరం లేదన్నారు. తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ వైఎస్ఆర్ 75వ జయంతి శుభాకాంక్షలు అన్నారు. మాజీ సిఎం ఇడుపులపాయకు రావడంతో దారి పొడవున పోలీసులు గస్తీ నిర్వహించారు. అలాగే ఘాట్ లోకి ఎక్కువ మందికి పోలీసులు అనుమతించలేదు. సిఎం హొదాలో ఉన్న సమయంలో ఇడుపులపాయలో ఎన్ని చెక్ పోస్టులు పెట్టారో అదే మాదిరిగా చెక్ పోస్టులు పెట్టి పోలీసులు తనీఖీలు చేశారు. మాజీ సిఎం జగన్ వెంట కడప ఎంపి అవినాష్ రెడ్డి, తిరుపతి ఎంపి గురుమూర్తి, అరకు ఎంపి తనూజా రాణి, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే చంద్రశేఖర్, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, గోవింద్ రెడ్డి, రమేష్ యాదవ్, మాజీ మంత్రి ఉషశ్రీ, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, రఘురాం రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ రెడ్డి, ఆర్టీసీ మాజీ ఛైర్మన్ మల్లికార్జున రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, మాజీ సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్ లు రాగా షర్మిలా వెంట పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ధ్రువకుమార్ రెడ్డి, ఇర్ఫాన్ బాషా, సలావుద్దీన్, విజయ జ్యోతి, అఫ్జల్ ఖాన్ తో పాటు ఉమ్మడి కడప జిల్లాకు చెందిన ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ముత్తారెడ్డి ని పరామర్శించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



హైదరాబాద్ జూన్ 08 (తరణం ప్రతినిధి)చింతలపూడి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తా రెడ్డి ఆరోగ్య పరిస్థితి బాగోలేదు అని తెలుసుకొని ఆదివారం హైదరాబాద్ లోని ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగ్గవరపు ముత్తారెడ్డి ని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు . అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అందరం అండగా ఉంటాం అని అదైర్యపడొద్దు అని ధైర్యం చెప్పారు.

# ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు



సిద్ధవటం జూలై 08(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 75 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.బాకరాపేట మూడు రోడ్ల సర్కిల్ ఉన్న వైయస్సార్ విగ్రహానికి మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి ప్రజా నాయకుడని ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు .కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి,మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి,ఉప మండల అధ్యక్షులు నారపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి సుబ్బారామిరెడ్డి,ఉపాసి రమణారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్,వలిచాన్ తదితరులు పాల్గొన్నారు

# కె. పిచ్చిరెడ్డి ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా హైస్కూల్ విద్యార్థులకు ఫుట్‌బాల్‌ల పంపిణీ:




కమలాపురం/వేంపల్లి జులై 8 (తరణం విలేఖరి) కె. పిచ్చిరెడ్డి ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ, కడప తరపున వేంపల్లి టౌన్‌లోని హైస్కూల్ విద్యార్థులకు ఫుట్‌బాల్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ గ్రామాల్లోని యువతలో శారీరక శ్రమ మరియు క్రీడలను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ఈ పంపిణీ జరిగింది. విద్యార్థులకు ఫుట్‌బాల్‌లను అందజేసి ఆనందాన్ని, ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమం క్రీడలపై ప్రేమ మరియు ఆసక్తిని పెంపొందించడం మరియు ఆరోగ్యకరమైన శారీరక శ్రమలలో పాల్గొనడానికి విద్యార్థులకు అవసరమైన వనరులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు శ్రీ సాజిద్ హుస్సేన్ విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడల ప్రాముఖ్యతను తెలియజేసి, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు మద్దతు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. సంస్థ యొక్క ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నజీర్ అహ్మద్ పాఠశాల సిబ్బంది మరియు గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొని మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు అంకితభావంతో పనిచేస్తున్న పాఠశాల సిబ్బంది కూడా విద్యార్థులను ప్రోత్సహించారు.

# కన్నుల పండుగగా తొగట వీర క్షత్రియ సంఘం, శ్రీ చౌడేశ్వరి ఆలయ కమిటీ, యువజన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం.

## భారీగా హాజరైన తొగటకుల బాంధవులు.

## శుభాకాంక్షలు వెల్లువ, ఘణంగా సన్మానం.

మదనపల్లె జులై 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలోని తొగటవీర క్షత్రియ సంఘం మరియు శ్రీ చౌడేశ్వరి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. నీరుగట్టువారిపల్లెలోనే చౌడేశ్వరి ఆలయం నందు తొగట వీర క్షత్రియ కుల ప్రముఖుల సమక్షంలో ఆదివారం ఈ కార్యక్రమం కన్నుల పండుగలా కొన సాగింది. ఈ కార్యక్రమానికి తొగటవీర క్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరుకాగా నూతన అధ్యక్షుడిగా పురాణం చంద్రశేఖర్, కార్యదర్శిగా బండి పవన్ కుమార్, కోశాధికారిగా రామిశెట్టి రత్నమయ్యలు బాధ్యతలు చేపట్టారు. అదే విధంగా యువజన సంఘం అధ్యక్షులు గా యు. శ్రీనివాసులు, కార్యదర్శి గా ఆర్. జగదీష్, కోశాదికారిగా బి. నరసింహులు, ఉపాధ్యక్షులుగా ఏ. చౌడప్ప, జి సి. రెడ్డెయ్య, బి. వెంకటేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మోడెం వీరాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ తొగటవీర క్షత్రియుల సంక్షేమం, అభివృద్ధికి నూతన కమిటీ పని చేస్తుందన్నారు. ప్రస్తుతం తొగటవీర క్షత్రియులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, భవిష్యత్తులో మరింత ముందంజ వేయాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులైన పురాణం చంద్రశేఖర్,బండి పవన్ కుమార్,రామిశెట్టి రత్నమయ్యలు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన తొగట వీరక్షత్రియులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. అందరి సహకారంతో తొగటవీర క్షత్రియుల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేస్తామన్నారు. గత కమిటీలు అవలంభించిన పద్ధతులను కొనసాగిస్తూనే మరింత విజయ వంతంగా చౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో తమ బాధ్యతలను నిర్వ హిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా పలువురు ప్రముఖులు, తొగట వీర క్షత్రియులు నూతన కమిటీ సభ్యులను ఘనంగా



సన్మానించారు. ఈ కార్య క్రమంలో గౌరవ అధ్యక్షులు మోడెం వెంకటరమణ, ఆర్. నీల కంఠ,యు. చంద్ర శేఖర్, ఉప్పు రామచంద్ర, ఆర్. చంద్ర శేఖర్, నార్నవరం వెంకటేష్, బండి నాగరాజు, లక్ష్మి నారాయణ, ఉప్పు శ్రీనివాసులు,పురాణం వెంకటరమణ,ప్రభాకర్,లోకేష్, భోజనపు వెంకట నారాయణ, కమలామ్రి కృష్ణ,33 వార్డు కౌన్సిలర్ ఎం.వి.రమణ,ఎం వి. రమణ, ఆర్ లోకేష్, ప్రభాకర్, భువనేశ్వరి సత్య, రామిశెట్టి ఆంజనేయులు, బొమ్మిశెట్టి కృష్ణమూర్తి, బొమ్మిశెట్టి పురు షోత్తం, నరావుల మణిశంకర్, మోడెం నాగరాజు, తుమ్మ గింజల వెంకటేష్, శివ, రమేష్, విశ్వనాథ్, యుటీఎఫ్ నాయకులు పురం వెంకట రమణ మరియు తొగటవీర క్షత్రియులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నటరాజు మెచ్చిన నృత్య గురువు శివ ప్రసాద్

## అతనికి నాట్యమే ప్రాణం...

## ఇరవై ఒక్క ఏళ్ల ప్రయాణంలో ఎన్నో మైలురాళ్లు

## వరల్డ్ రికార్డుతో గిన్నిస్ బుక్ లో చోటు



రాజంపేట.జూలై.8 (తరణం ప్రతినిధి) నటరాజు పరమశివుడు సైతం ఆయన నాట్యం చూసి అబ్బురపడతాడు. చిన్ననాటి నుంచి నాట్యంమే ప్రాణంగా జీవిస్తూ కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నారు. ఆయనే వెనిగలపాటి శివప్రసాద్... నాట్యతల ఆయనతోనే అంతరించిపోకూడదన్న సత్సంకల్పంతో 2003లో శివ డాన్స్ అకాడమీ స్థాపించి కూచిపూడి, జానపదం, సినీ నృత్యం, కోలాటం వంటి వివిధ సాంస్కృతిక కళలలో వేలాదిమంది కళాకారులను తయారు చేశారు. రాజంపేట మండలంలోనే కాక, ఉమ్మడి జిల్లాలలో పేరుగాంచిన నృత్య గురువులు శివ మాస్టర్ శిష్యులని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఆయన వద్ద శిక్షణ పొందిన అనేకమంది నేడు నిత్య గురువులుగా



స్థిరపడి జీవనోపాధి పొందుతున్నారు. రాజంపేట నియోజకవర్గం లోనే మొట్టమొదటిసారిగా డాన్స్ బేబీ డాన్స్ టీవీ షో లో పాల్గొని నాట్యకళలో ప్రతిభ చాటిన ఘనత శివ డాన్స్ అకాడమీకే దక్కుతుంది. ఆయన మండల స్థాయి నుంచి రాష్ట్ర మరియు జాతీయ స్థాయి వరకు చిన్నారులకు నృత్య వేదికను ఇవ్వడమే కాక, ఎన్నో అవార్డులు, సత్కారాలు అందుకుని విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. కాణిపాకం, శ్రీశైలం, హైదరాబాద్, రవీంద్ర భారతి వంటి వివిధ ప్రాంతాలలో కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి " ఔరా "అనిపించుకున్నారు. 2022 ఫిబ్రవరి 2వ తేదీన కూచిపూడి నృత్య ప్రదర్శనతో వరల్డ్ రికార్డు సాధించి గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించుకున్నారు. నేటికి అలుపెరగక నూనె వారి పల్లెలో తాను స్థాపించిన శివ డ్యాన్స్ అకాడమీ ద్వారా ఎంతోమందిని కళాకారులుగా తీర్చిదిద్దుతున్నారు. నృత్యం పట్ల ఆయనకున్న అంకిత భావం, పట్టుదల, కృషి చూసి అనేకమంది పెద్దలు ఆయనకు బాసటగా నిలుస్తున్నారు. పెద్దల సహకారంతో తన అకాడమీ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో రాజంపేట కీర్తి నిలబెడతానని పెనిగలపాటి శివప్రసాద్ చెప్పుకొస్తున్నారు. ఇలాంటి మహోన్నతమైన నృత్య గురువు రాజంపేట వాసి కావడం గర్వించదగ్గ విషయమని స్థానికులు గర్వంగా చెప్పుకుంటున్నారు.

# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహా నేత స్వర్గీయ వైయస్సార్.

## వైకాపా ఆధ్వర్యంలో 75వ వైయస్ఆర్ జయంతి వేడుకలు.

## ఘణ నివాళులు అర్పించిన పార్టీ నాయకులు.

మదనపల్లి జులై 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహా నేత స్వర్గీయ వైయస్సార్ అని మదనపల్లి వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్ అన్నారు. సోమవారం మదనపల్లి మండలం తట్టివారి పల్లి లో గల స్వర్గీయ వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి, అయన సేవలను స్మరించు కొంటూ వైకాపా ఆధ్వర్యంలో 75వ వైయస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, స్థానిక సర్పంచ్ సిద్దల దీపా వేమారెడ్డి ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నియోజకవర్గం ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్సి బి. నరేష్ కుమార్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహానేత వైయస్ఆర్ జయంతి ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు. అలాగే అయన అశయాల సాధన కోసం పునరంకితం అవుదామని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ స్వర్గీయ వైయస్ఆర్ ప్రజల కష్టసుఖాలను నేరుగా తెలుసు కోవడం కోడం పాదయాత్ర చేపట్టి దేశానికే ఆదర్శం గా పాలన సాగించారని కొనియాడారు. అయన తనయుడు గా మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్యం, విద్యను ప్రధానంగా ఎంతగానో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. మదనపల్లి వైయస్సార్సీపి ప్రజా సమస్యలపై నిరంతరం సమిష్టిగా పోరాడుతుందని స్పష్టం చేశారు. వైకాపా కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలలో స్వర్గీయ వైయస్సార్ కు సరిలేవ్వరని



నిరూపించిన మహా నేత అని కితాబును ఇచ్చారు. పేదల పక్షాన నాయకత్వం వహించిన స్వర్గీయ వైయస్సార్ భారతదేశ చరిత్రలో మునుపెవ్వరు చేయని విధంగా 108, పీజ్ రియంబర్స్మెంట్, పావలా వడ్డీ రుణాలు, రైతు రుణమాఫీ, విద్యుత్ బకాయిల మాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లు పెన్షన్లు తదితర పథకాలు అందించిన ఘనతను దక్కించు కొన్నారన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రజలు మరవని మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహా నాయకుడి ఆశయాల స్ఫూర్తి తో ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్పర్సన్ మనుజా రెడ్డి, వైస్ చైర్మన్ జింకా చలపతి, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా, కౌన్సిలర్లు షేక్ షబానా, రేణుకమ్మ, పాల్ చంద్రశేఖర్, రామ కృష్ణ రెడ్డి, సుగుణ ఆంజ నేయులు, శివారెడ్డి, ప్రసాద్ బాబు, సర్పంచ్ లు ఆనంద పార్థసారథి, ఈశ్వరయ్య, నాగరాజ రెడ్డి, ఎంపిపి రెడ్డెమ్మ వెలుగు చంద్ర, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వెంకటరమణ, అనంత ముని శేఖర్, నాగరాజ, వినుతా బాయ్ తో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

09.07_Thur-Tharanam 1-8.qxd 7/8/2024 5:55 PM Page 3



# అంబేద్కర్ గురుకుల పాఠశాల పై మండల తహసీల్దార్ వారికి వినతి పత్రం

లక్కిరెడ్డి పల్లి జులై 8 తరణం విలేఖరిడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లక్కిరెడ్డిపల్లి ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ విజయ అడ్మినిస్ట్రేషన్ పరంగా సమస్యలు, క్యాంపస్ క్వార్టర్స్ లో ప్రిన్సిపాల్ నివసించకుండా విద్యార్థులకు విద్య భోజనము (నాణ్యమైన) సరిగా అందించక తద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ లేక పోవడము, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పరోక్షంగా తగ్గిపోవడం 2023- 24 విద్యా సంవత్సరంలో 10 వ తరగతిలో సుమారు 20 మంది ఫెయిల్ కావడము గమనార్హం.కొందరు టీచర్లు స్టడీడ్యూటీలు, నైట్ స్టే డ్యూటీలు చేయకుండా గెస్ట్ ఫ్యాకల్టీ సిబ్బందితో చేయించడం, స్పెషల్ టీచర్స్ తో (మౌఖిక ఆదేశాలు) క్యాంపస్ ఇన్ ఛార్జ్ ఇవ్వడము. పై విషయాలను జిల్లా సమన్వయ అధికారిణి శ్రీమతి మాధవీలత గారి దృష్టికి అనేకసార్లుతీసుకపోయినప్పటికి ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. ఇన్ ఛార్జ్ జిల్లా సమన్వయ అధికారిణి గత నెల నుంచి పని చేయక పోవడము దారుణమైన విషయం. ఉమ్మడి జిల్లాకు 24 క్యాంపస్ లకు ఇన్ ఛార్జ్ పిల్లల తల్లి దండ్రులు పోన్ చేసినప్పటికీ పని చేయక పోవడం, కొంత మంది ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ పనిచేయలేదు.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లక్కిరెడ్డి పల్లి. సుప్రీం సేవా సంస్థ సెక్యూరిటీ గార్డులు సంఖ్య ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ తగ్గించారు. పాఠశాల/కళాశాల ప్రహరీ గోడ చాలవరకు పడి పోవడము విద్యార్థుల కు రక్షణ లేకుండా పోవడము, సెక్యూరిటీ గార్డులు కు విధులు



నిర్వహించడానికి ఒక గది అసంపూర్తిగా నిర్మించి వున్నారు ఆ గది అసంపూర్తిగా వున్నందున మీడియా వారు ప్రశ్నించగా వారిపై ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ వాగ్వాదం చేస్తూ అడిగే దానికి మీరు ఎవరు పొంతనలేని సమాధానము చెబుతూ కాలయాపన చేయడం పలు సమస్యల కు పరిష్కారము చేయవలెనని కోరుతున్నాను.

# భవిష్యత్ తరాలకు ఆదర్శం... ఆకాష్ వికోటి

**నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో**
**స్కిల్ డెవలప్‌మెంట్ సెమినార్**
**ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ టీవీ స్టార్,**
**స్పెల్‌బీ యూఎస్ కాంపిటీషన్ ప్రపంచ**
**విజేత ఆకాష్ వికోటి**
**ఆకాష్ వికోటిని ఘనంగా సత్కరించిన**
**నారాయణ విద్యాసంస్థల ఎం.డి. డాక్టర్ సింధూర,**

నెల్లూరు జూలై 7(తరణం బ్యూరో )నిరంతరం కృషి పట్టుదలతో ఒక్కొక్క అడుగు ముందుకేస్తూ... లక్షలాదిమంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు నేడు దేశ నలుమూలల నారాయణ విద్యాసంస్థలను నెలకొల్పడం జరిగిందని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పొంగూరు సింధూర తెలిపారు. నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలోని సెమినార్ హాల్‌లో నిర్వహించిన సెక్సెస్ ఒడిసి కార్యక్రమానికి డాక్టర్ సింధూర హాజరయ్యారు. ఆమెతో పాటు ముఖ్యఅతిథిగా ప్రముఖ టీవీ స్టార్, స్పెల్‌బీ యూఎస్ కాంపిటీషన్‌లో ప్రపంచ విజేతగా నిలిచిన నెల్లూరు సిటీకి చెందిన చిన్నారి ఆకాష్ వికోటి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సెక్సెస్ ఒడిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆకాష్ విక్కోటిని డాక్టర్ సింధూరతో పాటు నారాయణ విద్యాసంస్థల సిబ్బంది ఘనంగా సత్కరించారు. తదనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ సింధూర మాట్లాడుతూ.. స్పెల్ బి కాంపిటీషన్లో గెలుపొంది నెల్లూరు ఖ్యాతిని ప్రపంచ నలుమూలల విస్తరింపజేసేలా చేసిన బాలమేధావి ఆకాష్ వికోటి నేటితరం విద్యార్థులకు ఆదర్శనీయమని కొనియాడారు. నెల్లూరుకు చెందిన ఆకాష్ వికోటి ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందడం మనకు ఎంతో గర్వకారణమన్నారు. నారాయణ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు సైతం అన్నీ కాంపిటీషన్ టెస్ట్‌ల్లో అగ్రగామిగా నిలుస్తున్నారని






చెప్పారు. ఇంత ప్రతిభ చూపుతున్న నారాయణ విద్యాసంస్థల విద్యార్థులకు ఓ సారి బాలమేధావి ఆకాష్ వికోటిని పరిచయం చేసినట్లు తెలిపారు. తన అనుభవాలను నారాయణ విద్యాసంస్థల విద్యార్థులతో పంచుకునేందుకు ఇక్కడికి వచ్చినట్లు ఆమె తెలియజేశారు. అనంతరం బాలమేధావి ఆకాష్ వికోటి మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో నారాయణ విద్యాసంస్థలు అగ్రగామిగా నిలుస్తున్నాయని కొనియాడారు. ప్రణాళికలతో కూడిన చదువుతో ఖచ్చితంగా విజయం సొంతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కృషి, పట్టుదలతో విజయాలను అత్యంత సులభంగా కైవసం చేసుకోవచ్చని ఆకాష్ వికోటి తెలిపారు. నేను మా తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతోనే ఇంతటి ఘనవిజయాలని సొంతం చేసుకోగలిగానన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డీన్ లు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కు తీసుపోని ప్రభుత్వ పాఠశాలలు.

**విశ్రాంత ఉపాధ్యాయులను ఘనంగా**
**సన్మానించిన ఎమ్మెల్యే షాజహాన్ భాష.**

మదనపల్లి జులై 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కార్పొరేట్ కు ఏమాత్రం తీసుపోని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం వలన పేద విద్యార్థులు ఉన్నతమైన స్థానాలు చేరుకోగలుగుతున్నారని మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాష అన్నారు. సోమవారం బాలాజీ నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన విద్యా కిట్ల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలు బలపడడానికి ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో, స్వేచ్ఛగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడానికి అందరి అభిప్రాయాలు తెలుసుకుంటానన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించడంలో ఈ ప్రభుత్వం ముందుంటుంది అన్నారు. విద్యార్థులు ఇష్టంగా చదివి తల్లి దండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ పాఠశాలలో గత రెండు సంవత్సరాలుగా పదవీ విరమణ చేసి నిస్వార్థంగా బోధిస్తున్న విశ్రాంతి ఉపాధ్యాయుల సేవలను శాసనసభ్యులు కొని యాడారు. అనంతరం విశ్రాంతి ఉపాధ్యాయులైన పాలగిరి విశ్వప్రసాద్, ఆనంద నాయుడు, సరోజ ల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఉప విద్యాశాఖ




అధికారి పురుషోత్తం, ఎస్టీయు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్, ఉపాధ్యాయులు అమర్నాథ్, ఈశ్వర్ నాయక్, శైల శ్రీ, ఆనంద్, మహమ్మద్ ఖాన్ మరియు తెలుగుదేశం నాయకులు విద్యాసాగర్, గుర్రప్ప నాయుడు, నాగరాజు, అరుణ్ కుమార్, శామీర్ భాష, నారాయణస్వామి లు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు

సిద్ధవటం జూలై 08(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 75 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.బాకరాపేట మూడు రోడ్ల సర్కిల్ ఉన్న వైయస్సార్ విగ్రహానికి మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి ప్రజా నాయకుడని ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు .కార్యక్రమంలో వైసీపీ ష్ట మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి,మండల కన్వీనర్



నీలకంఠారెడ్డి,ఉప మండల అధ్యక్షులు నారపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి సుబ్బారామిరెడ్డి,ఉపాసి రమణారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్,వలిచాన్, కాడే రమణ నాయుడు,కాడే శ్రీనివాసులు నాయుడు, కొత్తమద్ది దిలీప్ తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీ విద్యార్థులకు ఉచిత డీయస్సీ శిక్షణ

లక్కిరెడ్డిపల్లి జులై 8 తరణం విలేఖరి కేంద్రంగా విద్యానికేతన్ కోచింగ్ సెంటర్ నందు మైనారిటీ విద్యార్థులకు ( ముస్లిం, క్రిస్టియన్ ) 60 రోజుల టెట్ మరియు డీఎస్సీ కోచింగ్ ఇవ్వనున్నట్లు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎం. లక్ష్మీ ముని కుమారి తెలియజేశారు. జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు. మరిన్ని వివరాలకు కరెస్పాండె%శీ%ట్ కె. సుధాకర్ 9550130802 నంబరు సంప్రదించగలరు

# యం.ఆర్.పి.యస్. జెండా ఆవిష్కరణ



బ్రహ్మంగారి మఠం, జూలై 08(తరణం విలేఖరి) : మండల టౌన్ పరిధిలో యం.ఆర్.పి.యస్. 30 వ ఆవిర్భావ దినోత్సవాన్ని యం.ఆర్.పి.యస్. , యం.యస్.పి. ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు యం.ఆర్.పి.యస్. జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో యం.ఆర్.పి.యస్. మండల అధ్యక్షులు యర్రంపల్లి జ్ఞానేశ్వర రావు, యం.యస్.పి. మండల అధ్యక్షులు సగిలి సుభాష్, యం.ఆర్.పి.యస్. సీనియర్ నాయకులు రవి, మండల ఉపాధ్యక్షులు జగన్, నాయకులు సురేంద్ర, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశానికి తొలిసారిగా హాజరుకానున్న ఎమ్మెల్యే




బ్రహ్మంగారి మఠం, జులై 08(తరణం విలేఖరి) : మండలంలో సర్వసభ్య సమావేశం జూన్ 11 బుధవారం ఎంపీపీ వీర నారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హాజరుకానున్నారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం చర్చించనున్నారు.

# మండల టీడీపీ ఉపాధ్యక్షులుగా శీలం నరసింహులు గౌడ్



బ్రహ్మంగారి మఠం, జూలై 08(తరణం విలేఖరి) : మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆశీస్సులతో మండల టీడీపీ అధ్యక్షులు సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు బ్రహ్మంగారి మఠం మండల టీడీపీ ఉపాధ్యక్షులుగా శీలం నరసింహులు గౌడ్ ను నియమించారు. పార్టీ ఆవిర్భావం నుండి కొనసాగుతూ పార్టీ మీద అపారమైన అభిమానంతో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కూడా పార్టీలోనే కొనసాగారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు , మండల టీడీపీ అధ్యక్షులు సుబ్బారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# వేడుకగా వైఎస్సార్75వ జయంతి వేడుకలు.

కమలాపురం, జూలై 8(తరణం విలేఖరి)కమలాపురం అనాధ బాలుర క్షేత్రాలయంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి,దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు మండల వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలు చదిపి రాళ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు .ముందుగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అనాధ బాలల మధ్య కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా అనాధ బాలలకు అల్పాహారాన్ని వితరణ చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడు మండల వైసీపీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఉత్తమారెడ్డి, రాజుపాలెం సుబ్బారెడ్డి ఉప్పు మండల అధ్యక్షులు కేశవరెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ మారుజోల శ్రీనివాసరెడ్డి, చవ్వా రెడ్డి గంగాధర్ రెడ్డి, గండి భాస్కర్ యాదవ్, రమణ శ్రీరాం,లక్ష్మీనారాయణ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, చదిపిరాళ్ళ చిన్ని మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు

09.07_Thur-Tharanam 1-8.qxd 7/8/2024 5:55 PM Page 4



# ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ ను మర్యాద పూర్వకంగా కలసిన పొదల నరసింహులు.

## వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ కోసం పార్లమెంట్ లో ఒత్తిడి తీసుకు రావాలని విజ్ఞప్తి.



మదనపల్లి జులై 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :హిందూపురం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ ను అనంతపురం లో మర్యాద పూర్వకంగా వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షులు పొదల నరసింహులు కలవడం జరిగింది. ఆదివారం వాల్మీకి ఉద్యోగుల సంఘం అనంతపురం జిల్లా వారి ఆధ్వర్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన వాల్మీకి ఎమ్మెల్యే, ఎంపీ కు ఘణంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ను కలుసు కొన్న పొదల నరసింహులు గత కొన్ని దశాబ్దాలుగా వాల్మీకి ఎస్టీ రిజర్వేషన్ సాధన కోసం తాము పోరాడుతున్న క్రమాన్ని వారి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే రానున్న పార్లమెంటు సమావేశాల్లో వాల్మీకి ఎస్టీ రిజర్వేషన్ సాధన బిల్లు సాకారం అయ్యే విధంగా ఒత్తిడి తీసుకురావాలని ఎంపీని కోరుతు వినతి పత్రం అందజేశారు. ఎన్నికలకు మునుపు కేంద్రంలోని ఎన్డీఏ రాష్ట్రంలోనే తెలుగుదేశం పార్టీ కూడా వాల్మీకి ఎస్టీ రిజర్వేషన్ బిల్లుకు అంగీకరించాయని గుర్తు చేశారు. ఈ పద్యంలో వాల్మీకి జాతి అభివృద్ధి కోసం జాతి బిడ్డగా రాజీలేని పోరాటం చేయాలన్నారు. అన్ని రంగాలలో వెనుకబడ్డ వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ సాధన ద్వారా మాత్రమే అన్ని రంగాల్లో ముందుకు సాగ గలరని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి గంపల గంగరాజు రాష్ట్ర కోశాధికారి మేకల విజయ మోహన్ నాయకులు సుదర్శన్ బాబులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు..

## పూలమాలవేసి నివాళులర్పించిన మన్నవరపు రవికుమార్ యాదవ్







నెల్లూరు జూలై 8(తరణం బ్యూరో )దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు సైదాపురంలో ఘనంగా జరిగాయి.సైదాపురంలోని బస్టాండులో వైకాపా మండల అద్యక్షుడు మన్నారపు రవికుమార్ యాదవ్, సొసైటీ అద్యక్షులు శివకుమార్ అద్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలువేసి నివాళి అర్పించారు.అనంతరం కేక్ కట్ చేశారు. అక్కడవారందరికీ స్వీట్లు,పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు రాజు, బాస్కర్ రావు,మోహన్ రావు.ప్రసాద్ రాజు,సుబ్బారెడ్డి, ఆదిశేషయ్య నాయుడు, అబ్బిరాజు,శివ,రమేష్, పెంచలయ్య,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా వైయస్సార్ 75వ జయంతి వేడుకలు.

## వైయస్ఆర్ ఆశయాల సాధనతోనే కాంగ్రెస్ 2029 లో అధికారం లోకి వస్తుంది. కాంగ్రెస్పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ కె బాషా.



మదనపల్లి జులై 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ ఆదేశాలు మేరకు రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ కె బాషా ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ వైయస్సార్ 75వ జయంతి వేడుకలు నిర్వహించారు. సోమవారం స్వర్గీయ వైయస్సార్ చిత్ర పటానికి పూల మాల వేసి, పుష్పలతో ఘన నివాళులు అర్పించారు.అలాగె కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ కె బాషా మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆశయాల సాధనతోనే కాంగ్రెస్ పార్టీ 2029 లో రాహుల్ గాంధీ నాయకత్వం లో కేంద్రం లో,వైఎస్ఆర్ తనయ షర్మిళా రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లో అధికారం లోకి వస్తుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి గామహానేత స్వర్గీయ డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి అద్భుత పాలన అందించారని, పేద ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని కొని యాడారు. సుమారు 55 సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి అపర భగీరధుడుగా ప్రఖ్యాతి గడించారన్నారు. అయన ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా 108, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ పథకాలు వేటికి అవే ప్రత్యేకమన్నారు. అంతే కాకుండా ముస్లిం మైనారిటీ లకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ రద్దు చేసిన కమిటీ లను త్వరగా కొత్త కమిటీ లను నియమించి పార్టీకి నూతన జవసత్వాలు నింపాలని ఆకాంక్షించారు. అంతే కాకుండా డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ముస్లిమ్ మైనారిటీ ల అభ్యున్నటి కోసం అహర్నిశలు శ్రమించారని ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉర్దూ భాషను రెండవ అధికార భాషగా గుర్తించిన ఘనత ఆయనకే ఉందన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉర్దూను రెండవ బాషగా మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు గా డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ షర్మిళా రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ తిరిగి గ్రామ స్థాయి నుండి బలోపేతమై వచ్చే శాసన సభ ఎన్నికలకు పూర్తి స్థాయి లో సన్నర్థం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు వైఎస్ఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం లో పున రంకితం కావాలని పిలుపు నిచ్చారు. మహబూబ్ పీర్ మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ ఆదేశాలు మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో స్వర్గీయ వైయస్అర్ జయంతి ని పండుగ వాతావరణం లో నిర్వహించడం జరిగిందన్నారు. అయన ఆనాడు తీసుకు వచ్చిన పథకాలు నేటికీ దేశ వ్యాప్తంగా కొనసాగు తున్నాయంటే అందులోనే అయన గొప్ప ధనం దాగి ఉ ందన్నారు. అయన బౌతికంగా దూరమైన, ప్రజల హృదయాల్లో ఎప్పటికి అలాగే ఉ ంటారన్నారు. ఈ కార్యక్రమం లో సయ్యద్, సమీర్, వై. ఈశ్వరమ్మ, పవన్ కుమార్ రెడ్డి, భాస్కర్, రమేష్, పాలేటి, షేక్ మహబూబ్ బాషా లు పాల్గొన్నారు.

# రైతులకు జీలుగులు అందజేత.

## వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి



సైదాపురంలోని రెండో రైతు భరోసా కేంద్రంలో రైతులకు జీలుగు విత్తనాలను మండల వ్యవసాయాధికారిణి హైమావతి చేతుల మీదుగా రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఏ.వో హైమావతిమాట్లాడుతూ..మండలంలోని అన్నీ రైతు భరోసాకేంద్రాల్లో 150 క్వింటాళ్ళు పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ అవకాశాన్నిరైతులు సద్వినియోగం చేసుకోవాలని,ఇంకనూ విత్తనాలు రైతులకు అవసరమైతేఅందజేస్తామని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖసహాయకులు పుష్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇసుక భారం పడకూడదు అనే ఉద్దేశంతోనే,అందరికీ అందుబాటులో ఇసుక.

## సరసమైన ధరకే ఇసుక. పుత్తా నరసింహారెడ్డి



కమలాపురం జూలై8(తరణం విలేఖరి) గతంలో ఇసుక ధరలు ఆకాశాన్నంటే సామాన్యులు భారము పెరిగి కట్టడాలు అసంపూర్తిగా నిలుపుకున్న భవన దారులకు నిర్మాణదారులకు ఇసుక నూతన పాలసీ విధానం ఎంతో తోడ్పాటు నిచ్చిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన ఇసుక పాలసీ విధానాన్ని సోమవారం కమలాపురం లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలో ఇసుక అందుబాటులో లేక కార్మికులు, భవన నిర్మాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ఆయన అన్నారు.ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు ఇవన్నీ గమనించి తాము అధికారంలోకి రాగానే అందరికీ అందుబాటులో నూతన ఇసుక పాలసీని అమలు అమలు చేశారన్నారు.భవన నిర్మాణదారులు తమ నిర్మాణాలు పూర్తి కాకపోవడానికి ఇసుక మరియు ముడి సరుకుల ధరలు ఆకాశాన్ని అంటడంతో నిర్మాణాలు అసంపూర్తిగా ఆపేశారని నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఆయనదృష్టికి వచ్చిన ఇసుక విషయాన్ని కూటమి ప్రభుత్వంతో చర్చించి ఇసుక నూతన విధానాన్ని అమలులోకి తెచ్చిన ఘనత చంద్రబాబుదేనని పుత్తా కొనియాడారు గతంలో ఇసుక కావాలంటే వేలకు వేలు వెచ్చించి ఎదురుచూడాల్సిన కాలం ఉండేదని కానీఇప్పుడు ఇసుక రవాణా, లోడింగ్ ఖర్చులు భరిస్తే చాలని ప్రభుత్వం తెలిపినందుకు గృహ నిర్మాణదారులు కూడా హర్షం వెలబుచ్చారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఇచ్చిన హామీలన్నీ అధికారంలోకి రాగానే సియమ్ చంద్రబాబు హామీల అమలుకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. పెన్షన్ అమలు, రైతులు తాము పండించిన పంటలకు బీమా చెల్లింపు విధానాన్ని అమలులోకి తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాఘవరెడ్డి,వాసుదేవ రెడ్డి, దివాకర్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, ఎర్రబల్లే సుబ్బారెడ్డి, సర్పంచ్ నాగేంద్రారెడ్డి, సుబ్బరాయుడు యాదవ్, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# చైతన్య సర్వీస్ సొసైటీ కి అండగా ఉంటాను.

## ఎమ్మెల్యే షాజహాన్ భాష.




మదనపల్లి జులై 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :చైతన్య సర్వీస్ సొసైటీ కి అండగా ఉంటానని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష అన్నారు. సోమవారం స్థానిక దేవత నగర్ లో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చే నడపబడుతున్న చైతన్య అనాధ ఆశ్రమం, ఆనంద వృద్ధాశ్రమం మరియు ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాదరణకు గురైన పిల్లలు కాదు అందరికీ అండగా మన మందరం ఉంటాం, నేను ప్రత్యేకంగా తోడుగా నీడగా ఉంటానన్నారు. అంతే కాకుండా బి కే పల్లి దగ్గర ఇచ్చిన స్థలంలో మీరు నిర్మాణాలు చేసుకోండి అన్నింటికీ తోడుగా, అండగా నేనుంటానని ప్రతి నెలా పెద్ద మొత్తం లో అద్దె విద్యుత్తు, నీటి చార్జీలు భరించడం చాలా కష్టం కావున వెంటనే మీరు బికేపల్లి లో మీకు కేటాయించిన స్థలంలో ఆశ్రమ పనులు ప్రారంభించుకోమని కావలసిన అన్ని రకాల అనుమతులు నేను ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్,ఎమ్మెల్యే గారికి దుశ్శాలువ తో సత్కరించి అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు జనరల్ సెక్రటరీ కవిత రాణి ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పట్నం గిరిజమ్మాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణ చరణ్ షీల్డ్, మరియు జ్ఞాపిక లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయులు అజయ్,జనార్ధన్, రెడ్డి శంకర్, గౌసియా బేగం,వెంకటేశ్వర ప్రసాద్ లు పాల్గొన్నారు.

# వేడుకగా వైఎస్సార్75వ జయంతి వేడుకలు.



కమలాపురం, జూలై 8(తరణం విలేఖరి)కమలాపురం అనాధ బాలుర క్షేత్రాలయంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి,దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు మండల వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలు చదిపి రాళ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు .ముందుగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అనాథ బాలల మధ్య కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా అనాధ బాలలకు అల్పాహారాన్ని వితరణ చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడు మండల వైసీపీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఉత్తమారెడ్డి, రాజుపాలెం సుబ్బారెడ్డి ఉప్పు మండల అధ్యక్షులు కేశవరెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ మారుజోల శ్రీనివాసరెడ్డి, చవ్వా రెడ్డి గంగాధర్ రెడ్డి, గండి భాస్కర్ యాదవ్, రమణ శ్రీరాం,లక్ష్మీనారాయణ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, చదిపిరాళ్ళ చిన్ని మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు

# ది కేవ్ పబ్ కేసులో కీలక విషయాలు వెల్లడించిన..డీసీపీ




శేరిలింగంపల్లి, జూలై 08 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ పరిధిలో గల మాదాపూర్ రాయదుర్గం ది కేవ్ పబ్ కేసులో కీలక విషయాలు వెల్లడించారు. మాదాపూర్ డీసీపీ వినీత్. డ్రగ్స్ కేసులో పట్టుబడిన వారిలో మొత్తం 24మందికి పాజిటివ్ అని తేలింది. పబ్ లోని డీజేలతో కలిసి నిర్వాహకులు డ్రగ్స్ అమ్మినట్లు గుర్తించామన్నారు. పబ్ ఓనర్లు పరారీలో ఉన్నారని, వారిపై కేసు బుక్ చేశామని తెలిపారు. డ్రగ్స్ ఎవరు సప్లయ్ చేస్తున్నారనే వివరాలు అరా తీస్తున్నారు. అనంతరం

మాదాపూర్ డీసీపీ యువతి , యువకులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. డ్రగ్స్ తీసుకున్నా, వారి కోసం పబ్ లలో పార్టీలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని మాదాపూర్ డిసిపి వినీత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పబ్ లలో తనిఖీలు చేసేటప్పుడు అక్కడికక్కడే యూరిన్ పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పాజిటివ్ తేలితే సంబంధిత వ్యక్తులపై ఎన్ డి పి యస్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. మత్తు పదార్థాలు ఎవరైనా అమ్మినా, వాడినా 8712671111 ఈ ఫోన్ నంబర్ కు కాల్ చేయాలని ప్రజలను కోరారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు






ఖానాపూర్ జులై 8(తరణం బ్యూరో ) మహానేత మాజీ స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించారు ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొని పలువురు చిత్రపటానికి పూలమాలవేసారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజా నాయకుడు తుది శ్వాస వరకు ప్రజా సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం మండల అధ్యక్షులు ధోనికెని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు సౌకత్ పాషా, నాయకులు లక్ష్మి పతి, ద్యవతి రాజేశ్వర్,శేషాద్రి, గోవింద్, రాజ్ కుమార్, చరణ్, శివ,సంతోష్, మలయ్య యాదవ్, నిట్ట రవి, తదితరులు పాల్గొన్నారుబి

# ఒంటరితనం భరించలేక ఆత్మహత్య చేసుకున్న.. యువతి



పఠాన్ చేరు, జూలై 08 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం ఒంటరితనం భరించలేక ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన పఠాన్ చేరు అమీన్ పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు..మాధవపురి హిల్స్ కాలనీలో ఉంటున్న రీనా(30)భర్తతో మనస్పర్థల కారణంగా విడాకులు తీసుకుని వర్క్ ఫ్రం హోం డ్యూటీ చేసుకుంటూ తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఈ క్రమంలో మానసిక ఒత్తిడి తగ్గేందుకు ఉపయోగిస్తున్న 130 మాత్రలను ఒకేసారి మింగి ఆమె ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# కొమరం భీమ్ స్టడీ సర్కిల్ సందర్శన అభివృద్ధికి సహకరిస్తా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్




ఖానాపూర్ జులై 8(తరణం బ్యూరో )విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఉంటుందని ఉన్నత చదువుల కోసం విద్యార్థులు అహర్నిశలు కష్టపడి చదవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. హైదరాబాదులోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు సమీపంలో గల కొమరం భీమ్ స్టడీ సర్కిల్ ను సందర్శించారు.అక్కడ నాగోరావ్ కొడుకు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలన్నారు.జీవితంలో ఎన్ని ఒడిదొడుకులు వచ్చిన వాటిని ఎదుర్కొంటూ లక్ష్య సాధన దిశగా పయనించాలని పేర్కొన్నారు. స్టడీ సర్కిల్ అభివృద్ధికి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.కంప్యూటర్, బుక్స్, సరైన వసతులు కల్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 10న జిల్లా కలెక్టరేట్ ముందు బీడీ కార్మికుల ధర్నా విజయవంతం చేయాలి జిల్లా కార్యదర్శి

**సునారికారి రాజేష్**

ఖానాపూర్ జులై 8(తరణం బ్యూరో )తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఇ నెల 10 న ఉదయం 10:30కు నిర్మల్ జిల్లా కలెక్టరేట్.ముందు జరిగే బీడీ కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలనీ జిల్లా కార్యదర్శి సునారి కారి రాజేష్ ఖానాపూర్ మండలంలో పలు గ్రామాలలో వీడి కార్మికుల కంపెనీలలో విస్తృతంగా కరపత్రాలు పంచుతూ ప్రచారం చేయడం జరిగింది.ఖానాపూర్ పట్టణంలోని విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సునారికారి రాజేష్‌లి మాట్లాడుతూ బీడీ కార్మికులకు చేయూత పథకం కింద నాలుగు వేల రూపాయలు బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇవ్వాలని, కనీస వేతనం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో బీడీ కార్మికులందరికీ పథకం కింద నాలుగు వేల రూపాయలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిన నేటి వరకు అమలు చేయలేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీడీ పరిశ్రమల పనిచేస్తున్న బీడీ ప్యాకింగ్, కాటన్, నెలసరి ఉద్యోగులకు ఆంక్షలు లేకుండా ఇవ్వాలి. నెలకు 2016 ఇస్తున్న వారికి కూడా ఇవ్వాలి. బీడీ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాల్సిన ప్రభుత్వాలు గత 14 సంవత్సరాలుగా వేతనాలు పెంచడం లేదు. జీవో విడుదల చేయలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీస వేతనం జీవో విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న



సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం రాజీనామా చేసిన కార్మికులందరికీ 10000 ఇవ్వాలని, డిమాండ్ చేశారు.కార్మికులందరూ ఈ నెల 10 న నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు బీడీ కార్మికులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం లింగన్న, డివిజన్ నాయకులు మాలావత్ జెవింధ్ మద్దినేని చిన్న రాజన్న, ముంజం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించాలి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




నిర్మల్ జులై 8(తరణం బ్యూరో ) ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు ప్రజలకు అవసరమైనపుడు పోలీసు స్పందనపైనే ప్రధానంగా దృష్టసారిస్తానని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు, సోమవారం స్థానిక పోలీసు కార్యలములో ఎస్పీ స్వయంగా ప్రజా పిర్యాదుల విభాగం నిర్వహించారు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను తెలియజేసి అర్జిలను సమర్పించారు, వారికి అప్యాయంగా పలకరించి ఓపిగ్గా సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తగు ఆదేశాలు జారి చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రజలు నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించు కోవాలన్నారు వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులకు ప్రజలకు సంబంధాలు మెరుగుపరుస్తూ శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా సాగుతున్న తరుణంలో ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజాదివస్ కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని అన్నారు అనుమాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వచ్చిన , గంజాయి విక్రయం జరుగుతున్నా రావణ చేస్తున్న, వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాళ్ళన్నారు జిల్లా వాట్సప్ నెం. 8712659599 కు సమాచారం తెలియజేయాలని ఎస్పీ జానకి షర్మిల కోరారు.

# హత్య మిస్టరీని ఛేదించిన బాసర పోలీసులు

**చిన్న గొడవె యువకుడి హత్య దారుణంగా**

**కాల్చి వేత ఎస్పీ డా "జానకి షర్మిల**

**ముగ్గురు మైనర్ బాలురు అరెస్టు, ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్ లు స్వాధీనం**

నిర్మల్ జులై 8(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లా ఎస్.పి డా.జి.జానకి షర్మిల పర్యవేక్షణ లో, ఎ.ఎస్.పి భైంసా, ముధోల్ సీఐ, బాసర ఎస్ఐ లు నెల రోజుల్లోనే హత్యోదంతాన్ని చెజించారు పాత్రికేయుల సమావేశంలో హత్య కేసు వివరాలను వెల్లడించారు ప్రణాళిక ప్రకారం సమాచార వ్యవస్థను ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసుకోవడంతోపాటు, సాంకేతిక పరిజ్ఞానంను వినియోగిస్తున్న జిల్లా పోలీసులు దర్యాప్తులో పురోగతి సాధించి జటిలమైన కేసులను సైతం చేధిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఆదివారంసాయంత్రం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి హత్య మిస్టరీని ఛేదించిన తీరు, నిందితుల అరెస్టు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జూన్ 1న బాసర మండల కేంద్రంలోని శారదా నగర్ వెనుకన గల టవర్ వద్ద యువకుడిని హత్య చేసి ముళ్ళకంప లో వేసి కాల్చివేసిన ఉదంతంపై జూన్ 1 న బాసర పోలీస్ స్టేషన్ లో గుర్తు తెలియని మృతదేహం హత్య కేసు నమోదు చేసినట్లు తెలిపారు, ఇట్టి కేసును తీవ్రంగా పరిగణించడంతో ఎస్పీ ఆధ్వర్యంలో ఎ.ఎస్.పి భైంసా, ముధోల్ సీఐ, బాసర ఎస్ఐ దర్యాప్తు చేసినట్లు తెలిపారు. రంగంలోకి దిగిన పోలీసులు ముందుగా గుర్తు తెలియని మృతదేహంను ఫకీరాబాద్ కి చెందిన అర్జున్ గా గుర్తించి గత 35 రోజులుగా అన్ని కోణాల్లో సమాచారాన్ని సేకరించి దర్యాప్తుని వేగవంతం చేశారని పేర్కొన్నారు. ఈ క్రమంలో సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ లో డేటా ఆధారంగా స్థానికంగా సేకరించిన సాక్ష్యాధారాలతో గుర్తించిన నిందితులు సీసీల్ 1 టు 3 బాసర, సగ్రోలి (బిలోలి) చెందిన ముగ్గురు వ్యక్తులు. జూన్ 1 న ప్రొద్దున 3 నుండి 4 గంటల ప్రాంతం లో హతుడు అర్జున్ ధర్మబాద్ లో గల ప్రణయ్ టీ షాప్ దగ్గర నేరస్థులు ఉండగా ఫోన్ చేసుకుంటా అని వారి మొబైల్ నుండి హతుడు తన పడిపోయిన ఫోన్ కు డయల్ చేసినాడు. తర్వాత నేరస్తులు వారి ద్విచక్ర వాహనం మీద బాసరకు వెళ్లడం గమనించి వారిని హతుడు లిఫ్ట్ అడుగగా నిరకరించి నందుకు హతుడు త్రాగిన మైకంలో వారిని బూతూ మాటలు తిట్టి గొడవ పడి నాడు.




దానికి నేరస్థులు కోపం లో అతడిని చంపుదామని అనుకుని హతుణ్ణి అదే ద్విచక్రవాహనంపై కూర్చుండ పెట్టుకుని నలుగురు ఒకే బైక్ పై బాసర ఖాజా హోటల్ దగ్గర రాగానే నేరస్తులు మళ్ళీ హతుణ్ణి కొట్టగా హతుడు మళ్ళీ బూతూ మాటలు అన్నారు తదుపరి నేరస్థులు హతుణ్ణి టవర్ పక్కన తీసుకెళ్లి అక్కడ దొరికిన కట్టెతో తలపై కొట్టివెంటనే అందులో నుండి ఒకరు హతున్ని పట్టుకోగా మరొకరు పెద్ద బండ రాయి తీసుకుని మెడ పై పారేసి హత్య చేసి పక్కన ఉన్న ముళ్ళకంప పై హతుణ్ణి వేసి నిప్పు పెట్టి అక్కడి నుండి పారిపోయారని తెలిపారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యల్లో భాగంగా విశ్వసనీయ సమాచారం మేరకు ఈనెల 7 న ఆదివారం ఉదయం బాసర రైల్వే స్టేషన్ దగ్గర అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితులను విచారించగా నేరం ఒప్పుకొని నేరస్తులు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని ఫోన్ లను పటిష్టమైన సాక్ష్యాధారాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం జోడించి కేసు దర్యాప్తును పూర్తి చేసి న్యాయస్థానంలో నిందితులను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. నిందితులకు కఠినంగా శిక్షపడే విధంగా న్యాయస్థానంలో తుది నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. గుర్తుతెలియని శవంను ముందుగా గుర్తించి హత్యకు దారి తీసిన ఉదంతాన్ని చాకచక్యంగా దర్యాప్తు చేసి చేదించిన ఎ.ఎస్.పి భైంసా అవినాష్ కుమార్ ముధోల్ సీఐ జి.మల్లేష్ , బాసర ఎస్ఐ కే. గణేష్ , బృందం సభ్యులను జిల్లా ఐటీ కోర్ టీం సిబ్బంది రామకృష్ణ, శ్రీనివాస్, నరేందర్, కిరణ్, రాజేశ్వర్ లను ఎస్పీ జానకి షర్మిల అభినందిస్తూన్నట్లు పేర్కొన్నారు.

09.07_Thur-Tharanam 1-8.qxd 7/8/2024 5:55 PM Page 6



## హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి అవగాహన కొరకు ర్యాలీ




కడప, జూలై 8 (తరణం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి - జి శ్రీదేవి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ సెక్రటరీ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి - కె. ప్రత్యూష కుమారి సూచనల మేరకు "ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ మొదలగు అంశాల అవగాహన కొరకు రోడ్ షో/ర్యాలీ పెద్ద దర్గా నుండి అమీర్ థియేటర్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కడప టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇబ్రహీం, సబ్ ఇన్స్పెక్టర్ రాయుడు, ఖాన్, కానిస్టేబుళ్లు, పార లీగల్ వాలంటరీలు, కోర్టు సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా టాపర్ గా నిలిచిన కొత్త మాధవరం విద్యార్థి



ఒంటిమిట్ట జూలై 8 తరణం విలేఖరి రాష్ట్ర వ్యాప్తంగా 2023 డిసెంబరు మూడవ తేదీన జాతీయ ఉపకార వేతన పరీక్షను నిర్వహించారు. కాగా ఈ ఫలితాలను సోమవారం విడుదల చేసినట్లు ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం పాఠశాల హెచ్ఎం నాగలక్ష్మి తెలిపారు. బచ్చల చరణ్ కుమార్ 180కి 94 మార్కులు సాధించి బీసీఏ విభాగంలో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారని ఆమె అన్నారు. విద్యార్థికి పలువురు అభినందనలు తెలిపారు. నోడల్ ఆఫీసర్ పుష్పరాజుకు విద్యార్థి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చాగణం లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించిన సుబ్బారెడ్డి,నాయకులు



నెల్లూరు జూలై 8(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని చాగణం బస్టాండ్ సమీపంలో వైసీపీ సీనియర్ నాయకులు కమలపూడి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో దివంగత రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా దివంగత రాజశేఖర్ రెడ్డి గ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు పంచిపెట్టారు.. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ..ప్రజల గుండెల్లో స్థిర స్థాయి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర రాజకీయాల పెను మార్పు తీసుకువచ్చిన పేదవాడి నేనున్నాను. అనే ధైర్యం ఇచ్చారు. ఇంటి వద్దకి సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డికి దక్కుతుంది. రైతులు కష్టాల్లో 12 గంటలు కరెంటు ఇచ్చేవారు. 108 సేవలు ఎంతోమంది ప్రాణదానం చేసిన దివంగత రాజశేఖర్ రెడ్డి కె దక్కుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, గ్రామ సర్పంచి పెంచలయ్య, శేఖర్ రెడ్డి, చంద్ర రెడ్డి,శ్రీనివాసులు యాదవ్,రవి చంద్ర యాదవ్,రాజా రెడ్డి, సుకుమార్ రెడ్డి, చిరంజీవి, గంగయ్య యాదవ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# భారత్ జోడోయాత్రకు వై.ఎస్.ఆర్ స్ఫూర్తి

### -వై.ఎస్.ఆర్ 75వ జయంతి
### - డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్



హైదరాబాద్ జూలై 08 (తరణం బ్యూరో)వై.ఎస్.ఆర్ 75వ జయంతి సందర్భంగా డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్ స్పందించారు. కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలిపారు. వై.ఎస్.ఆర్ అసలైన ప్రజా నాయకుడు అని కొనియాడారు. ఎల్లప్పుడూ ప్రజల కోసమే బ్రతికిన నాయకుడు వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి అని కీర్తించారు. ఆయన మరణం అత్యంత విషాదం అని ఆవేదన వ్యక్తం చేశారు. వై.ఎస్.ఆర్ బ్రతికి ఉంటే ఏపి ముఖచిత్రం వేరేలా ఉండేదని.. ఈ రోజు ఆంధ్రప్రదేశ్□కి ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. కష్టాలు, కన్నీళ్లు ఉండేవి కావని తెలిపారు. ఆయన వారసత్వాన్ని షర్మిల సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆ నమ్మకం తనకు ఉందని ధీమాను వ్యక్తం చేశారు. వై.ఎస్ షర్మిల న్యాయకత్వంలో ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. వై.ఎస్.ఆర్□ లో ఉన్న ధైర్యం, సిద్ధాంతాలు, న్యాయకత్వ లక్షణాలు షర్మిలలో తాను చూశానని తెలిపారు. తాను వ్యక్తిగతంగా వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి ఎంతో నేర్చుకున్నానన్నారు. ఆయన పాదయాత్రే భారత్ జోడో యాత్రకు స్ఫూర్తి అని తెలిపారు. నాడు వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ఎండనక, చలిఅనక వర్షాలు కూడా లెక్క చేయకుండా ప్రజల కోసం, వారి కష్టాలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేశారని చెప్పారు. అందుకే తనకు ఆయన స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. జూలై 8న 75 వ జయంతి సందర్భంగా వై.ఎస్.ఆర్□ కు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో పార్టీ విస్తరించేందుకు, పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు వై.ఎస్ షర్మిల అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు అని జూలై 8 ఆయన జయంతిని పురస్కరించుకుని కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు మంగళగిరిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరుకానున్నారు. మరి కొందరు కాంగ్రెస్ పార్టీ పెద్దలు కూడా ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ జయంతి నుంచే కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపుతూ కాంగ్రెస్ గెలుపుకు అనుసరించాల్సిన విధివిధానాలను దిశానిర్దేశం చేయనున్నారు. కార్యకర్తల్లో సరికొత్త జోష్□తో పార్టీ కార్యక్రమాలు చేపట్టేందుకు అడుగులు వేయనున్నట్లు తెలుస్తోందని అన్నారు.

# రాష్ట్రంలో 35 కార్పొరేషన్ చైర్మన్ ల నియామకం ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం





శేరిలింగంపల్లి, జూలై 08 (తరణం ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నామినేషన్ పదవులుపేర్లు -కార్పొరేషన్లుజన్వేర్ రెడ్డి- సీడ్స్ డెవలప్మెంట్,కాసుల బాలరాజు ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్,జంగా రాఘవరెడ్డి- ఆయిల్ సీడ్స్ అభివృద్ధి సంస్థ,మానాల మోహన్ రెడ్డి-రాష్ట్ర సహకార సంఘం,రాయల నాగేశ్వరరావు- స్టేట్ వెర్ హౌసింగ్,వి జ్ఞానేశ్వర్ ముదిరాజ్- ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ,మెట్టు సాయి కుమార్- మత్స్యసహకార సంఘం,ఎండీ రియాజ్- తెలంగాణ స్టేట్ గ్రంథాలయ పరిషత్,పొదెం వీరయ్య- స్టేట్ ఫారెస్ట్ డెవలప్మెంట్,కాల్వ సుజాత- స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్,ఫ్ ఆర్.గుర్నాథ్ రెడ్డి. స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్,ఎన్.గిరిధర్రెడ్డి- సెట్విన్,జనక్ ప్రసాద్- స్టేట్ మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డ్,ఎం.విజయబాబు-స్టేట్ ఇరిగేషన్ డెవలప్ మెంట్,వి నాయుడు సత్యనారాయణ- రాష్ట్ర హస్తకళల అభివృద్ధి,అనిల్ తరవర్ణి- స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్,టి.నిర్మల జగ్గరెడ్డి-స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్,పి అనిత ప్రకాష్ రెడ్డి- స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్,మన్నె సతీశ్ కుమార్-స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్మెంట్,చల్లా నర్సింహారెడ్డి- స్టేట్ అర్బన్ ఫైనాన్స్ ఇన్ ఫ్రక్చర్ డెవలప్మెంట్ కోఆపరేషన్,వి కె.నరేందర్ రెడ్డి- శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ఇ.వెంకట్రామిరెడ్డి- కాకతీయ ఆర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, పి మల్లరెడ్డి రాంరెడ్డి- స్టేట్ రోడ్ డెవలప్మెంట్,పటేల్ రమేశ్ రెడ్డి- స్టేట్ టూరిజం డెవలప్మెంట్, ఎంఏ ఫహీం- స్టేట్ ఫుడ్ కార్పొరేషన్,బండ్లు శోభారాణి- స్టేట్ ఉమెన్స్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్, ఎం.వీరయ్య- స్టేట్ వికలాంగుల కో ఆపరేటివ్ డెవలప్మెంట్,వి కె.శివసేనారెడ్డి- స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్, అలేఖ్య పుంజాల - స్టేట్ సంగీత నాటక అకాడమీ,ఎన్. ప్రీతమ్- స్టేట్ షెడ్యూల్ క్యాస్ట్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్,నూతి శ్రీకాంత్-స్టేట్ బీసీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్, బెల్లయ్యనాయక్- స్టేట్ షెడ్యూల్డ్ ట్రైబల్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్ మెంట్, వి కె.తిరుపతి- స్టేట్ గిరిజన కో- ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్,జె.జైపాల్-మోస్ట్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ డెవలప్మెంట్,ఎంఏ జబ్బర్- స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కో- ఆపరేషన్ వైస్ చైర్మన్, నామినేటెడ్ పదవుల జాతరమార్చి 15న జీవో, ఎన్నికల కోడ్ ఎఫెక్ట్ నిలిపివేత, తాజాగా విడుదల చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంనామినేటెడ్ పదవుల జాతరకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందిమొత్తం 35 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ఇవాళ ఉత్తర్వులు విడుదల చేసింది. నిజానికి ఈ నియామ కానికి సంబంధించిన జీవో మార్చి 15నే ప్రభుత్వం సిద్ధం చేసింది. ఎన్నికల కోడ్ దృష్ట్యా జీవో విడుదల ఆగిపోగా తాజాగా ఆ జీవోను రిలీజ్ చేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ పదవుల కోసం తీవ్ర స్థాయిలో పోటీ ఏర్పడింది. ఈ పదవులుటికెట్ త్యాగం చేసిన వారికి ప్రయార్టీ పదవుల పంపకాల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నేతలు పలు దఫాలుగా ఢిల్లీలో ఏఐసీసీ పెద్దలతో చర్చలు జరిపారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరగాల్సి ఉండగా ఈ నేపథ్యంలో పెండింగ్ లో ఉన్న నామినేటెడ్ పోస్టుల్లో 35 మందిని వివిధ కార్పొరేషన్ చైర్మన్ లుగా నియమించింది. వీరంతా రెండేళ్ల పాటు పదవుల్లో కొనసాగనున్నట్లు ఉత్తర్వుల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో టికెట్లు త్యాగం చేసిన వారికి నామినేటెడ్ పదవుల్లో ప్రయార్టీ దక్కింది. సూర్యాపేట అసెంబ్లీ టికెట్ ఆశించి భంగపడిన పటేల్ రమేశ్ రెడ్డి, ఇబ్రహీంపట్నం రాంరెడ్డి మల్రెడ్డి, బాన్సువాడ-కాసుల బాలరాజు, ఖమ్మం రాయల నాగేశ్వరరావు గోషామహల్ - మెట్టు సాయికుమార్, వర్ధంపేట జంగా రాఘవరెడ్డి, తాండూరు-కాల్వ సుజాత, బాల్కొండ ఈరపత్రి అనిల్, దేవరకొండ -బెల్లయ్య నాయక్, వనపర్తి-కె.శివసేనరెడ్డిలకు నామినేటెడ్ పదవులు కేటాయించారు. కార్యకర్తలను అధికారంలను భాగస్వాములను చేశాంరాజశేఖర్రెడ్డి ఆశయంఅంటేనే సంక్షేమం,అభివృద్ధి75వ జయంతి సందర్భంగాసీఎం రేవంత్ రెడ్డి నివాళివైఎస్ స్ఫూర్తితోనే చైర్మన్ లను ప్రకటించాం, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను అదుకో వాలని, వారిని అక్కున చేర్చుకుని అధికారంలో భాగస్వామ్యం చేయాలనే వైఎస్ఆర్ స్ఫూర్తి నుంచి ప్రేరణ పొందే వైఎస్సార్ జయంతి సందర్భంగా ఇవాళ 35 కార్పొరేషన్లకు చైర్మన్ లను ప్రకటించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఏదైనా కారణం చేత ఎన్నికల్లో టికెట్లు త్యాగం చేసినవారికి, పార్టీ గెలుపు కోసం కష్టపడినవారికి ఈ సందర్భంగా కార్పొరేషన్లకు చైర్మన్ లుగా నియమిస్తూ జీవోలను ఇచ్చామన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రేడ్డి 75వ జయంతి సందర్భంగా ఇవాళ హైదరాబాద్ పంజాగుట్ట సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాళులు అర్పించారు. అనంతరం ప్రజాభవన్ లో నిర్వహించిన వైఎస్ఆర్ ఫొటో ఎగ్జిబిషన్ కుహాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..వైఎస్ఆర్ ఆశయం రైతు సంక్షేమం, అభివృద్ధి అన్ని ఆయన స్ఫూర్తితోనే మూసీ ప్రక్షాళనకుతమ ప్రభుత్వం పూనుకుందని చెప్పారు. వైఎస్ఆర్ పాదయాత్రతో గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇటీవల రాహుల్ గాంధీ చెపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని వైఎస్ఆర్ సంకల్పించారని గుర్తు చేశారు. ప్రధానమంత్రి పదవి రాహుల్ గాంధీ ఒక్కఅడుగు దూరంలో ఉన్నాడని, రాహుల్ ను ప్రధానిగా చేయడానికిఎంతో దూరం లేదని త్వరలో ప్రధాని అవుతారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# బీసీ బాలికల వసతి గృహాన్ని పునః ప్రారంభించాలి

### -నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు

ప్రొద్దుటూరు,జులై 08,( తరణం ప్రతినిధి)ప్రొద్దుటూరు బీసీ బాలికల వసతి గృహాన్ని పునః ప్రారంభించాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని విద్యార్థినులు తో పాటు వాళ్ళ తల్లిదండ్రులు కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పొద్దుటూరు మండల తహసిల్దార్ కి ఇచ్చారు.పట్టణంలోని స్థానిక బొల్లవరం నందు ప్రైవేట్ బిల్డింగ్ లో నిర్వహిస్తున్న వసతి గృహం ఉన్నట్లుండి కుప్పకూలిపోవడం ద్వారా అప్పటినుంచి ఇప్పటివరకు విద్యార్థినులు అనుబంధ కళాశాల బాలికల వసతిగృహం నందు ఉన్నటువంటి గదుల్లోనే సర్దుబాటు అవుతూ చదువుకునేవారని అయితే అక్కడున్నటువంటి బిల్డింగ్ కూడా శిధిలా వ్యవస్థకు చేరుకోవడంతో ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని భయాందోళనతో ఇంటి దగ్గర నుంచి పాఠశాలకు వస్తూ విద్యను అభ్యసిస్తున్నారు అని అన్నారు. సమస్యను బీసీ వెల్ఫేర్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఇదిగో చేస్తాం అదిగో చేస్తామంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప విద్యార్థులకు ఎలాంటి వసతి కల్పించలేదని అన్నారు . వసతి గృహానికి సంబంధించిన వార్డెన్ అన్ని సౌకర్యాలతో కొత్త బిల్డింగ్ చూశామని ఉన్నతాధికారుల నుంచి మాకు అనుమతులు రాగానే మళ్లీ పునః ప్రారంభిస్తామని చెబుతున్నారని, ఇదే విషయాన్ని డివిజనల్ అధికారి కృష్ణయ్య గారిని చరవాణి ద్వారా సంప్రదిస్తే మా తరపున నుండి స్థానిక ఎమ్మెల్యే ని కలవగా ఆయన కూడా సానుకూలంగా స్పందించారని రోడ్డు భవనాల శాఖ మున్సిపల్ శాఖ నుండి అనుమతి వస్తే పునః ప్రారంభిస్తామని కల్లబొల్లి మాటలు చెబుతూ సమయాన్ని వృధా చేస్తున్నారే తప్ప విద్యార్థులకు ఎలాంటి సహకారం అందించలేదన్నారు. తమరు దయవుంచి ఈ సమస్యను గమనించి తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి సుదూర ప్రాంతాల నుండి ఎలాంటి రవాణా సౌకర్యం లేనప్పటికీ విద్యను అభ్యసించాలనే ఆశాభావంతో ఉన్న విద్యార్థుల చదువులకు అండగా ఉండాలని ,పాఠశాల వసతి గృహంలో 40 మంది ,కళాశాల వసతి గృహంలో 40 మంది విద్యార్థులు మొత్తం 80 మంది విద్యార్థులు అనుకూలంగా ఉండడానికి అందుబాటులో ఉన్న అనిబిసెంట్ మున్సిపల్ గ్రౌండ్ నైట్ షెల్టర్ నందు అన్ని వసతులు ఏర్పాటు చేయించి ప్రారంభించాలన్నారు. స్పందించిన తహసిల్దార్ తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూనే మళ్లీ పునః ప్రారంభించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు అని అన్నారు. ఈ సందర్భంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు తో పాటు , విద్యార్థినిలు వాళ్ళ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం....

## ..... జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



అన్నమయ్య జూలై 8( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, వివిధ శాఖల జిల్లా అధికారులతో తన చాంబర్లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులను ఆ శాఖ గురించి క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి ఆ కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా అధికారులందరూ పనిచేసి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని సూచించి అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ రావు, రాయచోటి, రాజంపేట, మదనపల్లి ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి

## ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి
## అర్జీలు ఎస్ఎల్ఏ పరిధి దాటరాదు
## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి





అన్నమయ్య జూలై 8( తరణం బ్యూరో) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలన్నారు. అందిన అర్జీలను ప్రాధాన్యతగా ఎప్పటికప్పుడు బాధ్యతాయుతంగా నూరు శాతం పరిష్కరించాలి. జిల్లావ్యాప్తంగా మండల, డివిజన్ స్థాయిలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కూడా చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. వచ్చిన అర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సమస్యపై అవగాహన కలిగించుకొని దానిని పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. పిదప నిర్ణీత గడువులోగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ తో పాటు జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణరావు, ఎస్డిసి రామసుబ్బయ్య లు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి... పరిష్కారం కొరకు సంబంధించి అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు సంబేపల్లె మండలం నారాయణ రెడ్డి గారి పల్లెకు చెందిన డి. ఆదిరెడ్డి... లింగప్ప కుంటకు రెవెన్యూ వారు సర్వే చేసి హద్దులు చూపడం జరిగిందని... సదరు చెరువు చుట్టూ బౌండరీ ట్రెంచ్ ఏర్పాటు నిమిత్తం ఉపాధి హామీ పథకం ద్వారా పనులు మంజూరు చేయించాలని కలెక్టరుకు అర్జీ సమర్పించారు.కలకడ మండలం ఎర్ర కొత్తపల్లి పాపి రెడ్డి గారి పల్లి కి చెందిన సి.సంగప్ప... నాకు 68 సంవత్సరాలు. వృద్ధాప్య పెన్షన్ వస్తోంది. అనారోగ్యం కారణంగా ఇటీవల నాకు శస్త్రచికిత్స జరిగింది. ఆ సమయంలో నా పింఛను తొలగించారు. విచారణ చేసి వృద్ధాప్య పింఛను మంజూరు చేయించవలసినదిగా కలెక్టరుకు అర్జీ సమర్పించారు.గాలివీడు మండలం కొర్లకుంట గ్రామం మజరా ఓరంవాండ్ల పల్లె నివాసి ఎం సూర్యప్రసాద్ రెడ్డి... తనకు ఉన్న మూడు ఎకరాల పొలంలో మామిడి చెట్లు పెంచుతున్నాను. ట్రాన్స్ఫార్మర్ నిమిత్తం గత నవంబర్లో విద్యుత్ శాఖకు రూ.25500 డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లించడం జరిగింది. మా పేరుతో విద్యుత్ పరికరాలు కొనుగోలు చేసినట్లు మెసేజ్ కూడా వచ్చింది. అయితే ఇప్పటివరకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయలేదు. విచారణ చేసి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు తగు చర్యలు తీసుకోవాలని విన్నవిస్తూ కలెక్టరుకు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వెలుగు సంస్థ 27వ వార్షికోత్సవ వేడుకలు.




మదనపల్లి జులై 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఘనంగా వెలుగు సంస్థ 27వ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. అలాగే సోమవారం ఆర్యవైశ్య సమాజం స్టేట్ సెక్రటరీ నాగరాజ్ కుమారుడు వెంకట కార్తీక్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా స్వర్గీయ పద్మజ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. 1997వ సంవత్సరంలో స్వర్గీయ పద్మజ ఆశయాల మేరకు స్వర్గీయ టి.ఎన్. రఘునాథ్ రెడ్డి అమృత హస్తాలతో ప్రారంభించ బడిన సంస్థ , 15 మంది దివ్యాంగులతో మదనపల్లె పట్టణం, బెంగుళూరు రోడ్ నందు ప్రారంభించబడి, నేడు అమ్మచెరువు మిట్ట నందు 145 మంది దివ్యాంగులు, మూగ బధిరులు మరియు వృద్దులకు అందిస్తోందని గుర్తు చేశారు. నేటికి 27 ఏళ్ళు పూర్తి చేసు కున్నందుకు యాజమాన్యం మరియు సిబ్బంది వెలుగు ప్రత్యేక పాఠశాల లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టి.ఎన్. రఘునాథ్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు, కడప కోటిరెడ్డి కుమారుడు రిటైర్డ్ ప్రినిపాల్ సెక్రటరీ జయభారత్ రెడ్డి పత్రిక విలేఖరులు , స్వచ్ఛంధ సేవాసంస్థలు, దాతలకు, వెలుగు సంస్థ కి ప్రారంభం నుండి ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నవారికి, వెలుగు సంస్థకి కృషి చేస్తున్నటు వంటి వెలుగు సిబ్బందికి, అధికారులకు, పెద్దలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు వెలుగు యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి, ట్రెజరర్ ఎన్. రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ పి. లీనా కుమారి మరియు వెలుగు సిబ్బందితో కలసి కేక్ కట్ చేసి సిబ్బందికి, పిల్లలకు, వృద్దులకు పంచిపెట్టారు. అనంతరం ఆర్యవైశ్య సమాజం స్టేట్ సెక్రటరీ నాగరాజ్ కుమారుడు వెంకట కార్తీక్ పుట్టిన రోజు వేడుక సందర్భంగా వెలుగు సంస్థకు విచ్చేసి వెలుగు ప్రాంగణం వీక్షించి పిల్లల మరియు వృద్దుల మధ్య పుట్టిన రోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజ్ మాట్లాడుతూ ఇంత మంది దివ్యాంగులకు , వృద్దులకు సేవలు అందిస్తున్న వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి ని అభినందించారు. మా ఆర్యవైశ్య సమాజం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. చివరిగా పిల్లల కు మరియు వృద్ధులకు స్నాక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి, వెలుగు ప్రిన్సిపాల్ లీనాకుమారి ,వెలుగు సిబ్బంది , పిల్లలు మరియు వృద్దులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ లో రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించడం కోసం ఆకస్మిక తనిఖీలు.

## కర్నూలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. సాల్ రెడ్డి.



మదనపల్లి జులై 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఖరీఫ్ పంట కాలం ప్రారంభంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించడం కొసం ఏర్పాటు చేసిన తనిఖీలలో భాగంగా సోమవారం మదనపల్లి పట్టణం లోని ఎరువులు, విత్తనాల దుకాణాలను కర్నూలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. సాల్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర స్థాయి బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు ఎమ్మార్పీ ధరలకే అందించాలని ఏవేని నకిలీలు అమ్ము తున్నట్లు విచారణలో తెలిసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే ఈ తనిఖీలలో భాగంగా రికార్డులు సక్రమంగా నిర్వహించని కారణంగా 5.02 లక్షల విలువ గల 18.60 టన్నుల ఎరువులకు అమ్మకపు నిలుపుదల ఆదేశాలు జారీ చేయడమైనది. అనధీకృత సంస్థల ఎరువులు, విత్తనాలు ఏవైనా అమ్మకానికి ఉంచినట్ల యితే వెంటనే సంబంధిత స్టాకు సీజ్ చేసి చట్ట పరమైన చర్యలు చేపట్ట బడునని హెచ్చరించ డమైనది. ఈ తనిఖీల్లో తిరుపతి విజిలెన్స్ ఎస్ ఐ.రామకృష్ణ నాయక్, అన్నమయ్య జిల్లా టెక్నికల్ ఏ.ఓ వెంకట మోహన్, మదనపల్లి మండల వ్యవసాయాధికారి నాగ ప్రసాద్ లు పాల్గొన్నారు.

# నాయకత్వ లోపం వల్ల ఓటమిపాలయ్యాం -

## కొమర
## - అధైర్య పడవద్దు
## - కార్యకర్తలకు అండగా ఉంటాం
## - కార్యకర్తల లోపం కాదు కేవలం నాయకత్వ లోపమే



ఒంటిమిట్ట జూలై 8 తరణం విలేఖరి రాజంపేట నియోజకవర్గంలో టిడిపి ఓడిపోవడానికి కేవలము నాయకత్వ లోపమేనని, కార్యకర్తల లోపం కాదని మాజీ రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ డైరెక్టర్, మాజీ సర్పంచ్, ఒంటిమిట్ట మండలం టిడిపి సీనియర్ నేతకొమర వెంకట నరసయ్య,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ ఓపెనేని సుబ్బమ్మ అన్నారు. ఆదివారం ఒంటిమిట్ట మండల పరిధిలోని హరిత కళ్యాణ మండపం వద్ద రాజంపేట నియోజకవర్గానికి చెందిన 6 మండలాల టిడిపి నాయకులతో, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నరసయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక మెజారిటీతో టిడిపి ప్రభంజనం సృష్టిస్తే రాజంపేటలో టిడిపి ఓడిపోవడం బాధాకరమని,సరైన నాయకత్వం లేకపోవడం వల్లే రాజంపేటలో టిడిపి ఓటరి పాలైనదని అన్నారు. 2024 ఎన్నికలలో టిడిపి పక్షాన నిలిచిన అభ్యర్థి గత 40 సంవత్సరాలుగా పార్టీకి సేవ చేసిన సీనియర్ నాయకులను పట్టించుకోకుండా నాయకత్వలేమితో వ్యవహరించాలని అన్నారు. రాజంపేట నియోజకవర్గం లో టిడిపికి సమర్థవంతమైన నాయకత్వం గల అభ్యర్థిని రాజంపేట నియోజకవర్గానికి ఇన్చార్జిగా నియమిస్తే రాజంపేటకు మరలా పూర్వ వైభవం వస్తుందని, ఈ విషయాన్ని పార్టీ అధినేత,, సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి, అలాగే యువ నాయకులు నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా కార్యదర్శి ఓబి నేని సుబ్బమ్మ, మాజీ ఎంపీపీ సోమ శ్రీనివాసులు సీనియర్ న్యాయవాది, రామదాసు,, ఆదినారాయణ, వీరబల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బాలు గోపాలరాజు బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు, మోదుగుల నర్సింహులు, యువ నాయకులు రఘునాథరెడ్డి పామూరు సుబ్రమణ్యం, చింత గింజల సుబ్రమణ్యం, మామిళ్ళ ఈశ్వరయ్య బొడిచెర్ల శ్రీనుమామిడి శ్రీనివాసులు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక స్టాక్ యార్డ్ ల నుండి అమ్మకాలు పటిష్టంగా, పారదర్శకంగా చేపట్టండి

### సిద్ధవటం జ్యోతి ఇసుక స్టాక్ యార్డ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్



కడప జులై 7: జిల్లాలో గుర్తించిన ఇసుక స్టాక్ యార్డ్ ల వద్ద రేపటినుండి పటిష్టంగా, పారదర్శకంగా అమ్మకాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అధికారులను ఆదేశించారు.ఆదివారం సిద్ధవటం మండలం జ్యోతి గ్రామం లోని ఇసుక స్టాక్ యార్డును రెవెన్యూ,పోలీసు అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ఇసుక విధాన నిబంధనల ప్రకారం ఇసుక అమ్మకాలు జరపాలని అధికారులకు ఆదేశించారు.ఇసుక అక్రమ తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. జ్యోతి ఇసుక స్టాక్ యార్డును మూడు పాయింట్లుగా ఏర్పాటు చేసుకొని రేపటి నుంచి అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక స్టాక్ యార్డ్ వద్ద మూడు షిఫ్టువిధానంలో మొదటి షిఫ్ట్ పంచాయతీ సెక్రటరీ రెండో షిఫ్ట్ షిఫ్ట్ డిజిటల్ అసిస్టెంట్ మూడో షిఫ్ట్ వెల్ఫేర్ సెక్రటరీలతో పాటు పోలీస్ సిబ్బంది విధుల్లో ఉండాలన్నారు. ఇసుక స్టాక్ యార్డ్ పాయింట్ వద్ద టెంట్ ఏర్పాటు చేసుకుని పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఇసుక డిమాండ్ ను బట్టి అన్ని విధాలుగా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో గుర్తించిన ఇసుక స్టాక్ యార్డ్ ల వద్ద 24 గంటలు పర్యవేక్షణ ఉండేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే జ్యోతి గ్రామంలో లోని గ్రామస్తులతో కలెక్టర్ ముచ్చటించారు. గ్రామంలోని సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.త్రాగునీరు, శానిటేషన్, క్లాప్ మిత్ర వంటి అంశాలపై ఆరా తీశారు. గ్రామంలోని స్ట్రీట్ లైట్లపై ఆరా తీసి పగటి పూట స్ట్రీట్ లైట్ వెలుగ కుండా చూసుకోవాలని సూచించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం వద్ద ఎక్కువగా నీరు నిలిచి చాలా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలపడంతో కలెక్టర్ వెంటనే స్పందించి పరిష్కార మార్గం చూపాలని డిజిటల్ అసిస్టెంట్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి మురుషా వల్లి, పోలీసు అధికారులు, సర్పంచ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలకు ఇసుకను అందుబాటులో ఉంచాలి:

### జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్



సిద్ధవటం జూలై 08(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) ప్రజా అవసరాలకు ఇసుకను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ తహసీల్దార్ మురషావలి, మండల అధికారులకు సూచించారు. సిద్దవటం మండలంలోని జ్యోతి ఇసుక రీచును ఆదివారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇసుక రీచ్ వద్ద రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక రీచ్ వద్ద 24 గంటలు సిబ్బంది విధులునిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జ్యోతి అంగన్వాడీ కేంద్రం వద్ద నీరు నిలుస్తున్నాయని స్థానికులు కలెక్టర్ దృష్టికి తేగా 10 రోజుల్లోగా నీరు నిల్వ లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, తహసీల్దార్, ఎంపిడిఓ లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు, సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న, ఏపీఎం వెంకటేశ్వర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అనురాధ పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట మండలంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం

- ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరిస్తాం
- ఫిల్టర్లు ఏర్పాటు చేసి ఏటి నీటిని అందిస్తాం
- భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తాం
- టిడిపి గొడుగు కింద అందరము ఏకమై స్థానిక ఎన్నికల్లో విజయం సాధిద్దాం
- టిడిపి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరును
- రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం






ఒంటిమిట్ట జూలై 8 తరణం విలేఖరి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం సోమవారం ఒంటిమిట్టలోని కార్యకర్తల తో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన త్వరగా టిడిపి మండల అధ్యక్షులు గజల నరసింహారెడ్డి, ఏ వన్ కాంట్రాక్టర్ ఎస్వీ కృష్ణ, టిడిపి ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు ఆధ్వర్యంలో ఏకశిలపై వెలసిన సీతారామ లక్ష్మణ మూర్తులను దర్శించుకున్నారు. టిటిడి అధికారులు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రధాన అర్చకులు వీణరాఘవాచార్యులు, మనోజ్ కుమార్ వారికి పుష్పమాలవేసి, శాలువా కప్పి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయం యొక్క విశిష్టతను వివరించారు. గంగ పేరూరు, పెద్ద పేరూరు, గొల్లపల్లి, రాజగుడిపల్లి పంచాయతీలలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు త్రాగునీటి సమస్యనాయన దృష్టికి తీసుకువెళ్లారు. త్రాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నామని అన్నారు, ఫ్లోరైడ్ ఎక్కువగా ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన స్పందించి త్వరలో ఏటిలో ఫిల్టర్ లను ఏర్పాటు చేసి శుభ్రమైన త్రాగునీరులు అందిస్తామని అన్నారు. తాము గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని,, ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని వారు ప్రజలను కోరారు. మండలం అంతా టిడిపి ఒకే గొడుగు కిందికి వచ్చి మండల సమస్యలను పరిష్కరించుకోవాలని, రానున్న స్థానిక ఎన్నికలలో టిడిపి విజయం సాధించాలని అన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో రాష్ట్రం పురోగతి చెందుతుందని, రాజంపేట నియోజకవర్గ సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. ఒంటిమిట్ట చెరువుకు నీరా అందిస్తున్న శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వద్దే రమణ, ఆంజనేయ రెడ్డి, పోలు బుచ్చ గారి పల్లె యామిరెడ్డి, జిలాని భాష, చంద్ర, ఈశ్వరయ్య, అయ్యావారయ్యా,రమణ, సుధాకర్ రాజు, ప్రతాపరెడ్డి, కొత్తపల్లి ఐవారయ్య, మండపం పల్లి భాష, ఒంటిమిట్ట మండల పరిధిలోని టిడిపి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి

### -జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి






కడప, జూలై, 8 (తరణం బ్యూరో) :- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి తోపాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ... అర్జీలకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల రిజిస్ట్రేషన్ ను పరిశీలించి, ఎలా చేస్తున్నారని, అక్కడి సిబ్బంది తో మాట్లాడి వివరాలు తెలుసు కొన్నారు.ఈ సందర్భంగా వచ్చిన అర్జీలలోపోరుమామిళ్ల మండల కేంద్రానికి చెందిన షేక్ మహమ్మద్ షఫీ తాను ఎం. ఏ., వరకు చదువుకొన్నానని మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి కాంట్రాక్/ ఔట్ సోర్సింగ్ క్రింద డిఎం డబ్ల్యు ఓ గా ఉద్యోగ ఉపాధిని కల్పించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు అర్జీని సమర్పించారు.కడప మండల కేంద్రానికి చెందిన ఆర్. పెరమ్మ కసినయన మండలం లో తన ఆధీనం లో ఉన్న భూమికి పట్టాను మంజూరు చేయాలని ఓ6ఆర్ అర్జీని సమర్పించి కోరి ఉన్నారు.బ్రహంగారి మఠం మండలం మద్దిరెడ్డిగారి పల్లి కి చెందిన ఎల్. వీరమ్మ తన అధీనంలో ఉన్న భూమిని ఇతరులు ఆక్రమించారని ఇప్పించాలని కోరుతూ అర్జీని సమర్పించారు.మైదుకూరు కు చెందిన ఎస్. జీలని బాషా మైదుకూరు మున్సిపాలిటీ నందు ఉద్యోగము చేస్తూ 2020 నందు రిటైర్ అయ్యానని తకు రావలసిన బకాయిలు రాలేదని తనకు ఇప్పించాలని ధరకాస్తు చేసుకొని ఉన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు ప్రైవేట్ క్లినిక్ లో....




కర్నూల్ జులై 08 తరణం బ్యూరో వామపక్ష పార్టీ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంఆర్ఓ కార్యాలయం ముందు ధర్నా....ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యురాలు పనితీరు విచిత్రంగా ఉంటుంది. ఉద్యోగం మాత్రం ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు మాత్రం వారు ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ క్లినిక్ లపై మక్కువ చూపుతూ గర్భిణీల నుంచి వేలాది రూపాయలు వసూళ్లు చేసుకుంటున్నారు. వీరి పై చర్యలు తీసుకోండి మహాప్రభో అని మొర పెట్టుకున్న ఇప్పటి వరకు పట్టించుకొనే నాథుడే కరువయ్యారని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎస్. రాజు, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మహేంద్ర బాబు,పిడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్ర బాబు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంఆర్ఓ శేషారెడ్డి కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రభుత్వం ఆసుపత్రి లో ఎక్కువ ప్రసవాలు రికార్డ్ స్థాయిలో నిర్వహించేవారు కానీ ఇప్పుడు మాత్రం ఇక్కడ ఉద్యోగం చేసే సూపరిండెంట్ మాత్రం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీలను వారి సొంత కుంపటి అయిన ప్రైవేటు క్లీనిక్ కు రేఫర్ చేసుకొని వారికి మాయ మాటలు చెప్పి బిడ్డ అడ్డం తిరిగిందని, బిడ్డ ఉమ్మి నీరు తాగిందని సిజేరియన్ లు నిర్వహించి డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారు. గత కొద్ది రోజుల క్రితం ప్రభుత్వ వైద్యురాలు నిర్లక్ష్యం వల్ల శిశువు మృతి చెందిన సంఘటన తెలిసిందే. అయితే ఈ విషయం పై జిల్లా డి.సి.హెచ్ కు ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి ఫిర్యాదు లు తీసుకొని వెళ్లి పోయిందే తప్ప ఇప్పటి వరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదు. అదేవిదంగా ఆ క్లినిక్ వెళ్ళితే గర్భిణీ కానీ బిడ్డ కానీ ఇద్దరు క్షేమంగా బయటకు వస్తారో.. లేదో.? అన్న ప్రాణ భయంతో గర్భిణీలు ఉన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహించకుండా ప్రైవేటు క్లీనిక్ లకు ప్రాధాన్యత ఇచ్చి గర్భిణీల నుంచి వేలాది రూపాయలు వసూళ్లు చేస్తున్న వైద్యురాలుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమం లో విద్యార్థి సంఘాల నాయకులు రామకృష్ణ నాయుడు,ఇమ్రాన్,నరసింహ రెడ్డి,తేజ, పరాక్, రాజు,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.